పురవాసులకే కాదు పూరిగుడిసెల వరకూ..

డిజిటల్ ఇండియా

- భారత్‌లో డిజిటల్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా దేశపథాన్ని ఎలా మార్చగలమో కింది సమీకరణం తెలియజేస్తుంది.
- భారత ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువచేసే సదుద్దేశంతో భారత ప్రభుత్వం డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టింది. అంతర్జాల అనుసంధానతను పెంచి దేశాన్ని సాంకేతిక రంగం సాయంతో మరింత శక్తిమంతంగా మార్చడం, తద్వారా ఎలక్ట్రానిక్ మాధ్యమాల ద్వారా పౌర సేవలను ప్రజలకు చేరువ చేయడం ఈ కార్యక్రమ లక్ష్యాలుగా ఉన్నాయి.
- ఈ క్రమంలో దేశవ్యాప్తంగా, పట్టణ ప్రాంతాలకే పరిమితం అయిన అంతర్జాల సంబంధ మౌలిక వసతులను గ్రామీణ ప్రాంతాలకూ చేరువచేసి భవిష్యత్ భారతాన్ని డిజిటలీకరించేందుకు డిజిటల్ ఇండియా కార్యక్రమం 2015, జూలై 1న ప్రధాని మోదీ ప్రారంభించారు.
- డిజిటల్ ఇండియా కార్యక్రమంలో మూడు ప్రధాన భాగాలు ఉన్నాయి.
  1. డిజిటల్ మౌలిక వసతుల కల్పన
  2. ప్రభుత్వ సేవలను డిజిటల్ మాధ్యమంగా అందించడం
  3. డిజిటల్ అక్షరాస్యత

1. డిజిటల్ మౌలిక వసతుల కల్పన

- ఇందుకు పౌరసేవలను సత్వరం అందించేందుకు ప్రధాన మాధ్యమంగా వేగవంతమైన అంతర్జాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం
- ప్రతి పౌరుడికీ ఆజన్మాంతం ఏకైక డిజిటల్ గుర్తింపును అందించడం, నాణ్యమైన, ఉన్నత ప్రమాణాలు కలిగిన ఆన్‌లైన్ సౌకర్యాలు కల్పించడం
- డిజిటల్, ఆర్థిక కార్యకలాపాలను చేపట్టేందుకు దేశ ప్రజల మొబైల్ ఫోన్, బ్యాంక్ అకౌంట్‌ల అనుసంధానతను ఆధారంగా చేసుకోవడం.

ఉదా. జన్‌ధన్ యోజన –ఆధార్–మొబైల్

- ఉమ్మడి సేవా కేంద్రాల ఫలాలను సులభంగా అందుకొనేలా చూడటం
- పబ్లిక్ క్లౌడ్ కంప్యూటింగ్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితం చేసుకోవడంలో ప్రజలకు అవగాహన పెంచడం

ఉదా. డిజిలాకర్

- సురక్షితమైన, భద్రతతో కూడిన సైబర్ కార్యకలాపాల నిర్వహణ

2. ప్రభుత్వ సేవలను డిజిటల్ మాధ్యమంగా అందించడం

- వివిధ ప్రభుత్వ విభాగాలు (లేదా) న్యాయ విభాగాల సేవలన్నింటిని ఒకచోట చేర్చి వాటి సేవలు సజావుగా అందేలా చూడటం
- ఆన్‌లైన్, మొబైల్ ఫోన్‌లు మాధ్యమంగా వాస్తవంగా అందాల్సిన సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావడం
- క్లౌడ్ వేదికల్లో నిక్షిప్తం చేసిన వ్యక్తిగత డాక్యుమెంట్‌లను ఏ ప్రాంతంనుంచైనా పొందేలా అందుబాటులో ఉంచడం.
- డిజిటల్ మాధ్యమాల్లోకి రూపాంతరం చెందించిన సేవల ద్వారా వ్యాపార నిర్వహణను అభివృద్ధిచేయడం సులభతరం చేయడం.
- ఆర్థిక లావాదేవీలను ఎలక్ట్రానిక్ మాధ్యమంగా అందించడం, నగదురహిత లావాదేవీలను ప్రోత్సహించడం
- Geospatial Information Systems–GIS వంటి వ్యవస్థలను విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో, అభివృద్ధి కార్యక్రమాల్లో వినియోగించడం.

3. డిజిటల్ అక్షరాస్యత

- సార్వత్రిక డిజిటల్ అక్షరాస్యత సాధించడం
- దేశ ప్రజలందరికీ వినియోగపడేలా సార్వత్రికంగా డిజిటల్ వనరులను అభివృద్ధి చేయడం
- డిజిటల్ వనరులను/ సేవలను అన్ని భారతీయ భాషల్లో అందుబాటులో ఉండేలా చూడటం
- ప్రభుత్వ పాలనను అందుకొనే క్రమంలో డిజిటల్ వేదికల మధ్య పరస్పర సహకారాన్ని సాధించడం, భారత పౌరులు ఎవరైనా ప్రభుత్వ డాక్యుమెంట్‌లు (లేదా) సర్టిఫికేట్లను భౌతికంగా సమర్పించాల్సిన అవసరం లేని డిజిటల్ వేదికలు అభివృద్ధి చేయడం.
- ప్రభుత్వం పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచడం, సత్వర నిర్ణయాలు తీసుకోవడంలో, పథకాల అమలులో లబ్ధిదారుల ఎంపిక, విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడంలో వాటిని సమీక్షించడంలోనూ ప్రజలందరినీ డిజిటల్ విప్లవం వైపునకు అడుగులు వేయించడంలో, సురక్షితమైన ఆన్‌లైన్ వేదికల ద్వారా ప్రజానీకం తమ దైనందిన అవసరాలు తీర్చుకోవడం వంటి వాటన్నింటినీ సాకారం చేసుకొంటూ భారతదేశాన్ని శక్తిమంతమైన డిజిటల్ సమాజంగా రూపొందించే క్రమంలో డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించారు.
- ప్రజాసేవల వ్యవస్థను మరింత పారదర్శకంగా నిర్వహించడానికి సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా దేశ ముఖచిత్రాన్ని మార్చే క్రమంలో 1990 నుంచి దేశంలో e–governance ప్రయత్నాలు మొదలయ్యాయి. కానీ, ఆ కార్యక్రమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేదు.
- ప్రస్తుతం భారత ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ ఇండియా కార్యక్రమంలో అటువంటి ఎలక్ట్రానిక్ గవర్నెన్స్ కార్యక్రమాలన్నీ ఒక్క తాటిపైకి వచ్చి ప్రజలకు మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన పాలనను అందించ గలుగుతున్నాయి.
- దీనికోసం 9 మూల స్తంభాలను లక్ష్యాలుగా గుర్తించి డిజిటల్ ఇండియాను ఆవిష్కరించే క్రమంలో వాటిని సాధించాలని నిర్దేశించుకొన్నారు. అవి...

1. బ్రాడ్‌బ్యాండ్ హైవేస్

- ఇందులో 3 విభాగాలు ఉన్నాయి.

(ఎ) గ్రామీణ ప్రాంతాల వారందరికీ బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించడం

- దేశవ్యాప్తంగా 2,50,000 గ్రామ పంచాయతీలను నేషనల్ ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ ద్వారా అనుసంధానిస్తారు.
- దీనికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ సంస్థ నోడల్ డిపార్ట్‌మెంట్‌గా పనిచేస్తుంది.

(బి) పట్టణ ప్రాంతాల వారందరికీ బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పించడం

- పట్టణ ప్రాంతాల అభివృద్ధిలో, భవనాల నిర్మాణ సాంకేతికతలను అభివృద్ధి చేయడంలో, సేవల బట్వాడా, సమాచార సంబంధ మౌలిక వసతులను కల్పించడంలో వర్చువల్ నెట్‌వర్క్ ఆపరేటర్స్ ప్రధాన భూమిక వహిస్తారు.

(సి) నేషనల్ ఇన్ఫర్మేషన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్

- దీని ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న నెట్‌వర్క్, క్లౌడ్ సేవలకు సంబంధించి మౌలిక వసతులను అనుసంధానిస్తారు.
- ఫలితంగా గ్రామ పంచాయతీల నుంచి వివిధ ప్రభుత్వ విభాగాలన్నింటి మధ్య వేగవంతమైన అనుసంధానత, క్లౌడ్ వేదికల నుంచి అవసరమైన సహాయ, సహకారాలు అందించడానికి వీలవుతుంది. దీనికోసం కింద పేర్కొన్న నెట్‌వర్క్‌లు ఉపయోగపడుతాయి.
- State Wide Area Network (SWAN)
- National Knowledge Network (NKN)
- National Optical Fibre Network (NOFN)
- Government User Network (GUN)
- The Meghraj Cloud
- స్థూలంగా చెప్పాలంటే, పైన పేర్కొన్న సమాచార, ప్రసార సాంకేతికతల మౌలిక వనరుల్లో భాగమైన పై అన్నింటినీ సమన్వయపరుస్తుంది. తద్వారా 100, 50, 20, 5 సంఖ్యల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను / సేవల కేంద్రాలను రాష్ట్ర, జిల్లా, బ్లాక్, పంచాయతీ స్థాయిల్లో సమాంతరంగా అనుసంధానించడానికి వీలవుతుంది.
- ఈ కార్యక్రమాలకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, నోడల్ డిపార్ట్‌మెంట్‌గా పనిచేస్తుంది.

2. దేశ ప్రజలందరికీ మొబైల్ కనెక్టివిటీ

- దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల వారికి మొబైల్ సర్వీస్‌లను అందించడానికి అనుసంధాన సౌకర్యాలు లోపించిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగింది.
- సమాచార సాంకేతిక రంగాల్లో విప్లవాత్మక మార్పుల వల్ల ప్రపంచమే ఒక కుగ్రామంగా మారుతున్న తరుణంలో దేశంలో సుమారు 55,619 గ్రామాలకు నేటికీ మొబైల్ సేవలు అందడంలేదు.
- ఈశాన్య ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఈ సదుపాయాలు లేని గ్రామాల్లో మొబైల్ సేవలను అందజేయాలని ప్రతిపాదించారు.
- ఈశాన్యేతర ప్రాంతాల్లో ఇటువంటి గ్రామాలకు దశలవారీగా మొబైల్ సేవలు అందించనున్నారు.
- కార్యకలాపాలు నిర్వర్తించడానికి నోడల్ డిపార్ట్‌మెంట్‌గా డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలీకమ్యూనికేషన్స్ పనిచేస్తుంది.
- ఇందుకు 2014–18 మధ్య కాలంలో సుమారు 16,000 కోట్ల రూపాయలను వెచ్చించారు.

3. ప్రజలందరికీ అంతర్జాలం అందుబాటు కార్యక్రమం

- ప్రపంచవ్యాప్తంగా అంతర్జాల సేవలు, వాటితో పాటు అంతర్జాల వినియోగం గణనీయంగా పెరుగుతుంది. వివిధ ప్రభుత్వ శాఖలు ఆన్‌లైన్ వేదికల ద్వారా తమ వినియోగదారుల డాక్యుమెంట్‌ల పరిశీలన జరుపుతున్నాయి.
- దీనికి RTA– Mobile Application ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రజలు తమ దైనందిన అవసరాలకు కావలసిన డాక్యుమెంట్లు, సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేకుండా ఇంటి ముంగిట్లోనే వాటిని పొందే అవకాశాన్ని అంతర్జాలం అందిస్తుంది.
- ఇటువంటి సేవలను అంతర్జాల మాధ్యమంగా అందించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని రెండు విభాగాలుగా చేపడుతున్నారు. అవి..

ఉమ్మడి సేవా కేంద్రాలు

- గ్రామ పంచాయతీ పరిధిలో వీటిని ఏర్పాటు చేసి బలోపేతం చేస్తూనే వీటి సంఖ్యను 2,50,000కు పెంచనున్నారు.
- బహుళ సేవలను అందించేలా ప్రభుత్వ, వాణిజ్య సేవలు అన్నీ ఒకే కేంద్రంలో లభించేలా ఈ ఉమ్మడి సేవా కేంద్రాలను తీర్చిదిద్దుతున్నారు. దీనికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది.

బహుళ సేవా కేంద్రాలుగా పోస్టాఫీస్‌లు

- దేశంలోని 1,50,000 పోస్టాఫీస్‌లను బహుళ సేవాకేంద్రాలుగా మార్చాలని ప్రతిపాదించారు. దీనికోసం నోడల్ డిపార్ట్‌మెంట్‌గా డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ పనిచేస్తుంది.

4. e–Governance

- సాంకేతిక సహాయంతో ప్రభుత్వ పాలనలో సంస్కరణలు తేవడానికి కింది చర్యలు చేపడుతున్నారు.
- లబ్ధిదారులను ఎంపిక చేయడానికి నింపవలసిన దరఖాస్తు ఫారాలను సరళీకరించడం, అందరికీ అర్థమయ్యేలా డిజైన్ చేయడం, అవసరమైనంత, సాధ్యమైనంత తక్కువ సమాచారం సేకరించి అర్హులను ఎంపిక చేసేలా చూడటం
- పూర్తిచేసిన దరఖాస్తుల పరిస్థితిని ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పరిశీలించుకోవచ్చు.
- సర్టిఫికెట్లు, విద్యాసంబంధ డిగ్రీలు, గుర్తింపు పత్రాలు వంటి ముఖ్యమైన పత్రాలు ఆన్‌లైన్ రెపోసిటోరీస్‌లో నిక్షిప్తం చేసుకోవచ్చు. దీని మూలంగా పత్రాలను భౌతికంగా సమర్పించాల్సిన అవసరం ఉండదు.

తెలుగు అకాడమీ సౌజన్యంతో...

గ్రూప్-డీ, టెట్ ప్రత్యేకం

సైన్స్ అండ్ టెక్నాలజీ

విద్య, ఉద్యోగ సమాచారం

యూపీఎస్సీలో...

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 493
- **పోస్టులు:** లీగల్ ఆఫీసర్, ఆపరేషన్స్ ఆఫీసర్, సైంటిఫిక్ ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, రీసెర్చ్ ఆఫీసర్, సైంటిస్ట్ బీ, అసిస్టెంట్ కంట్రోలర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 12
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

టీఐఎఫ్ఆర్‌లో...

హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 9
- **పోస్టులు:** సైంటిఫిక్ ఆఫీసర్, ప్రాజెక్ట్ సైంటిఫిక్ ఆఫీసర్, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 13
- **వెబ్‌సైట్:** https://reruiment.tifrh.res.in

సీఎస్ఐఆర్‌లో...

సీఎస్ఐఆర్-సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ అండ్ ఆరోమాటిక్ ప్లాంట్స్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 8
- **పోస్టులు:** జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- **విభాగాలు:** జనరల్, స్టోర్స్ అండ్ పర్చేజ్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూన్ 16
- **వెబ్‌సైట్:** https://www.cimap.res.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

- సివిల్స్ ప్రిలిమ్స్, పోటీ పరీక్షలు: సోషల్, సైన్స్ అండ్ టెక్నాలజీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

భారత రాజ్యాంగ ప్రవేశిక ఏ పదాలతో ప్రారంభమవుతుంది?

పోటీ పరీక్షల ప్రత్యేకం

పాలిటీ

భారత రాజ్యాంగం

1. భారత రాజ్యాంగ పరిషత్ అధ్యక్షుడు?
ఎ) జవహర్‌లాల్ నెహ్రూ
బి) బీఆర్ అంబేద్కర్
సి) రాజేంద్ర ప్రసాద్
డి) వల్లభాయ్ పటేల్

2. కింది వారిలో రాజ్యాంగ రచనా కమిటీలో సభ్యులు కానివారు?
ఎ) అల్లాడి కృష్ణస్వామి అయ్యర్
బి) ఎన్ మాధవ రావు
సి) కేఎం మున్షీ
డి) హెచ్‌సీ ముఖర్జీ

3. భారత రాజ్యాంగం రూపొందించడానికి పట్టిన కాలం?
ఎ) 2 సంవత్సరాల 11 నెలల 8 రోజులు
బి) 2 సంవత్సరాల 11 నెలల 18 రోజులు
సి) 2 సంవత్సరాల 11 నెలల 28 రోజులు
డి) 2 సంవత్సరాల 10 నెలల 18 రోజులు

4. కింది వాటిలో లిఖిత రాజ్యాంగం లేని దేశం?
ఎ) అమెరికా బి) బ్రిటన్
సి) ఫ్రాన్స్ డి) ఆస్ట్రేలియా

5. కింది వాటిలో ప్రవేశికకు సంబంధించి సరికానిది గుర్తించండి.
ఎ) ప్రవేశిక రాజ్యాంగం పరిచయం వంటిది
బి) ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం వంటిది
సి) ప్రవేశిక రాజ్యాంగ జాతీయ లక్ష్యాల గురించి తెలుపుతుంది
డి) ప్రవేశిక రాజ్యాంగ మూడో భాగంలో ఉంది

6. రాజ్యాంగ ప్రవేశిక భారతదేశాన్ని ఎలా వర్ణించింది?
ఎ) సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం
బి) సర్వసత్తాక, సామ్యవాద, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం
సి) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం
డి) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యం

7. భారత రాజ్యాంగ ప్రవేశిక ఏ పదాలతో ప్రారంభమవుతుంది?
ఎ) సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యం
బి) పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కోసం
సి) భారతదేశ ప్రజలమైన మేము
డి) భారత రాజ్యాంగాన్ని మాకు మీకు ఇచ్చుకుంటున్నాం

8. భారత రాజ్యాంగ ప్రవేశికలో లేని పదాన్ని గుర్తించండి.
ఎ) న్యాయం బి) స్వాతంత్ర్యం
సి) సౌభ్రాతృత్వం డి) విశ్వశాంతి

9. రాజ్యాంగ ప్రవేశికలోని 'భారతదేశ ప్రజలమైన మేము' అనే వాక్యం ఎవరిని ఉద్దేశించింది?
ఎ) రాజ్యాంగ పరిషత్ సభ్యులను
బి) దేశంలో ఓటుహక్కు కలిగిన వారిని
సి) దేశంలో నివసించే వయోజనులను
డి) దేశంలో నివసిస్తున్న వయోజనులు, పిల్లలను

10. కింది వాటిలో సర్వసత్తాక రాజ్య లక్షణం కానిది?
ఎ) ఒక దేశానికి సంబంధించిన నిర్ణయాలు ఈ దేశం తీసుకోవడం
బి) ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకోవడం
సి) అగ్రదేశాలు ఆదేశించినట్లు నడుచుకోవడం
డి) వాణిజ్యం, విద్య సంబంధాల కోసం ఇతర దేశాలతో సంప్రదింపులు చేయడం

11. జతపరచండి.
1. సామ్యవాద రాజ్యం — ఎ. మత ప్రమేయం లేని రాజ్యం
2. లౌకిక రాజ్యం — బి. రాజులు రాణులు లేని రాజ్యం
3. గణతంత్ర రాజ్యం — సి. సంపదను అందరూ సమానంగా అనుభవించే అవకాశం గల రాజ్యం

ఎ) 1–ఎ, 2–సి, 3–బి
బి) 1–బి, 2–ఎ, 3–సి
సి) 1–సి, 2–ఎ, 3–బి
డి) 1–ఎ, 2–బి, 3–సి

12. కింది వాటిలో లౌకిక రాజ్య లక్షణం కానిది?
ఎ) అన్ని మతాలకు సమాన గౌరవం ఇవ్వడం
బి) మత ప్రమేయం లేని రాజ్యం
సి) మతాలు లేని రాజ్యం
డి) మత ప్రాతిపదికన ప్రభుత్వాలు ఏర్పడని రాజ్యం

13. కింది వాటిలో భారతదేశంలో జన్మించిన మతం?
ఎ) సిక్కు బి) బౌద్ధం
సి) జైనం డి) పార్శీ

14. దేశంలో గల మతాల వారీగా జనాభాను ఎక్కువ సంఖ్య నుంచి తక్కువకు గుర్తించండి.
1. హిందూ 2. ముస్లిం
3. క్రైస్తవులు 4. సిక్కులు
ఎ) 1, 2, 3, 4
బి) 1, 3, 2, 4
సి) 1, 4, 3, 2
డి) 1, 3, 4, 2

15. పార్లమెంట్‌లో ప్రస్తుత సభ్యుల సంఖ్య?
ఎ) 700 బి) 740
సి) 765 డి) 790

16. నేపాల్‌లో రాచరికం రద్దు చేసిన సంవత్సరం?
ఎ) 2004 బి) 2005
సి) 2006 డి) 2007

17. రాజ్యాంగ సభకు, రాష్ట్రాలకు, సంస్థానాలకు స్థానాలు కేటాయింపు జరిపినది?
ఎ) క్యాబినెట్ మిషన్ ప్లాన్
బి) వేవెల్ ప్లాన్
సి) మౌంట్‌బాటన్ ప్లాన్
డి) మిషన్ ప్లాన్

18. రాజ్యాంగ సభలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన సభ్యుల సంఖ్య?
ఎ) 21 బి) 26
సి) 31 డి) 36

19. రాజ్యాంగ సభలో మహిళల సంఖ్య?
ఎ) 15 బి) 19
సి) 29 డి) 39

20. రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్?
ఎ) నెహ్రూ
బి) రాజేంద్ర ప్రసాద్
సి) బీ ఆర్ అంబేద్కర్
డి) కుమార్ చౌదరి

21. భారత రాజ్యాంగ సభ రాజ్యాంగాన్ని ఆమోదించిన తేది?
ఎ) 1947, ఆగస్టు 15
బి) 1948, ఆగస్టు 14
సి) 1949, నవంబర్ 26
డి) 1950, జనవరి 26

22. భారత ముసాయిదా రాజ్యాంగంలో ఉన్న అధికరణలు, షెడ్యూల్స్ సంఖ్య?
ఎ) 315, 8 బి) 326, 8
సి) 395, 8 డి) 395, 10

23. అమెరికాలోని అధ్యక్ష తరహా ప్రభుత్వంలో కార్యనిర్వాహక వర్గానికి అధిపతి?
ఎ) ప్రధానమంత్రి బి) సెక్రటరీ
సి) అధ్యక్షుడు డి) గవర్నర్

24. కింది వాటిలో అధ్యక్ష తరహా ప్రభుత్వానికి వర్తించనిది?
ఎ) అధ్యక్షుడు కార్యనిర్వహణ అధిపతి
బి) వివిధ శాఖల సెక్రటరీ సూచనలను అధ్యక్షుడు పాటించాలి
సి) అధ్యక్షుడు వివిధ శాఖాధిపతులను తొలగించగలడు
డి) పైవేవీకావు

25. భారత అధ్యక్షుడు వీరి సలహాలను పాటించేలా రాజ్యాంగ సభ ఏర్పాట్లు చేసింది?
ఎ) గవర్నర్ బి) స్పీకర్
సి) కేంద్ర మంత్రులు డి) రాయబారులు

26. కింది వారిలో ఏకీకృత రాజ్యాంగ లక్షణం కానిది ?
ఎ) కేంద్ర రాజ్యతంత్రం
బి) ఏక పౌరసత్వం
సి) ఉప సర్వసత్తాక రాజ్యతంత్రాలు లేకపోవడం
డి) ద్వంద్వ రాజ్యతంత్రం

27. ఉప రాజ్యతంత్రాలు ఏ వ్యవస్థలో ఉంటాయి?
ఎ) ఏకకేంద్ర బి) సమాఖ్య
సి) అధ్యక్ష తరహా
డి) పార్లమెంటరీ తరహా

28. భారత ద్వంద్వ రాజ్యతంత్రం ఏ దేశ రాజ్యాంగాన్ని పోలి ఉంది?
ఎ) ఐర్లాండ్ బి) రష్యా
సి) అమెరికా డి) ఇంగ్లండ్

29. కింది వారిలో ఉభయ జాబితాకి చెందింది?
ఎ) వివాహం
బి) వారసత్వ చట్టాలు
సి) పౌర విచారణ స్మృతి
డి) జల రవాణా

30. భారతదేశ న్యాయ వ్యవస్థ నిర్మాణం ఏ దేశ విధానంతో సమీప పోలిక ఉంది?
ఎ) అమెరికా బి) ఇంగ్లండ్
సి) కెనడా డి) రష్యా

31. కింది వాటిలో సరికానివి గుర్తించండి.
ఎ) భారత సమాఖ్యలో ద్వంద్వ రాజ్యతంత్రాలు ఉన్నాయి
బి) భారతదేశంలో ద్వంద్వ న్యాయవ్యవస్థలు ఉన్నాయి
సి) అమెరికాలో సమాఖ్య న్యాయవ్యవస్థ, రాష్ట్ర న్యాయవ్యవస్థలు వేర్వేరుగా ఉన్నాయి
డి) పౌర విచారణ స్మృతి, శిక్షాస్మృతి, పౌర నేర చట్టాల స్మృతులు ఉభయ జాబితాలో ఉన్నాయి.

32. కింది వాటిలో సరైనవి గుర్తించండి.
ఎ) చట్టాలు చేసే అంశాలను కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉభయ జాబితాగా విభజించారు
బి) ఉభయ జాబితాలోని అంశాలపై రాష్ట్రాలు, కేంద్రాలు చట్టాలు చేయవచ్చు
సి) ఉభయ జాబితాపై కేంద్రానిదే ఆధిక్యత
డి) పైవన్నీ సరైనవే

33. '1935 చట్టానికి నకలు భారత రాజ్యాంగం' అని విమర్శించింది?
ఎ) దామోదర్ స్వరూప్ సేథ్
బి) మౌలానా హస్రత్
సి) సోమనాథ రంజన్ ఠాకూర్
డి) ఎస్‌సీ బెనర్జీ

34. రాజ్యాంగ ముసాయిదా భారతీయ నేపథ్యంలో కీలకమైన గ్రామాలను విస్మరించింది అని పేర్కొన్నది?
ఎ) దామోదర్ స్వరూప్ సేథ్
బి) మౌలానా హస్రత్
సి) సోమనాథ రంజన్ ఠాకూర్
డి) ఎస్‌సీ బెనర్జీ

35. భారత రాజ్యాంగ ముసాయిదా ఏ దేశం నుంచి ఏమీ గ్రహించలేదని డీఎస్ సేథ్ విమర్శించారు?
ఎ) అమెరికా బి) ఇంగ్లండ్
సి) ఆస్ట్రేలియా డి) రష్యా

36. భారత రాజ్యాంగం శాసన సభా స్థానాల్లో ఏ వర్గాలకు రిజర్వేషన్ కల్పించారు?
ఎ) షెడ్యూల్డ్ కులాలు
బి) షెడ్యూల్డ్ తెగలు
సి) మహిళలు
డి) 1, 2

37. కింది వాటిలో ప్రభుత్వ విధానాలను నిర్దేశించేవి?
ఎ) ప్రాథమిక హక్కులు
బి) ఆదేశిక సూత్రాలు
సి) ప్రాథమిక విధులు
డి) న్యాయస్థానాలు

38. రాజ్యాంగ అధికరణలను సవరించింది?
ఎ) శాసనసభ బి) సుప్రీంకోర్టు
సి) పార్లమెంటు డి) రాష్ట్రపతి

39. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన తేది?
ఎ) 1947, ఆగస్టు 15
బి) 1949, నవంబర్ 26
సి) 1950, జనవరి 26
డి) 1951, జనవరి 1

40. గ్రామాలకు స్వయం ప్రతిపత్తి కల్పించడానికి ఉద్దేశించిన రాజ్యాంగ సవరణ?
ఎ) 56 బి) 66
సి) 73 డి) 77

జవాబులు

1.సి	2.డి	3.బి	4.బి
5.డి	6.సి	7.సి	8.డి
9.డి	10.సి	11.సి	12.సి
13.డి	14.ఎ	15.డి	16.డి
17.ఎ	18.బి	19.ఎ	20.సి
21.సి	22.ఎ	23.సి	24.బి
25.సి	26.డి	27.బి	28.సి
29.డి	30.సి	31.బి	32.డి
33.బి	34.ఎ	35.డి	36.డి
37.బి	38.సి	39.సి	40.సి

రక్షణ చర్యలు

1. గుజరాత్‌లో భుజ్‌లో తీవ్ర భూకంపం సంభవించిన సంవత్సరం?
ఎ) 1999 బి) 2001
సి) 2004 డి) 2009

2. రిక్టర్ స్కేల్‌పై ఏ ప్రకృతి వైపరిత్యాన్ని కొలుస్తారు?
ఎ) తుఫాన్‌లు బి) వరదలు
సి) భూకంపాలు డి) సునామీలు

3. భూకంపం సంభవించినప్పుడు కింది ఏ చర్యను చేయకూడదు?
ఎ) టేబుల్ వంటి వాటి కింద తలపై చేతులు పెట్టుకొని కూర్చోవాలి
బి) లిఫ్ట్‌లుపయోగించాలి
సి) భవనాలు, బ్రిడ్జ్‌లకు దూరంగా వెళ్లాలి
డి) విద్యుత్ సరఫరా ఆపివేయాలి

జవాబులు
1.బి 2.సి 3.బి

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో